# గారుడోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

వేద, పురాణ, ఇతిహాస, స్మృతివాఙ్మయంలో గరుత్మంతుడికి చాలా విశిష్టమైన స్థానం ఉన్నది. ముక్కోటిదేవతలతో అందరికి వారివారి స్థాయినిబట్టి పూజ్యత ఉన్నది. వారిలో కొందరు అత్యంత కష్టదశలలో ఉన్నపుడు ఆ కష్టదశను దాటి సుఖజీవనాన్ని సత్వరమే పొందడం కొరకై వరప్రసాదులైన దేవతలు, బ్రహ్మవిష్ణుమహేశ్వరులు, లక్ష్మీ, సరస్వతి, పార్వతులు కాక మరికొందరు అత్యంతమహిమాన్వితులైన దేవతలున్నారు. వారిలో గరుత్మంతుడు కూడ ఒక ప్రముఖుడు. "**గిరతీతి గరుడః, గురద్భ్యాండయతే ఇతి గరుడః, గురుమాదాయ డయతే ఇతి గరుడః**" అనేటటువంటివి గరుడ శబ్దవ్యుత్పత్తులు. వీటిలో ముఖ్యమైనది "**గురుమాదాయ డయతే ఇతి గరుడః**" అనే వ్యుత్పత్తి. మిగిలినవి మిగతా పక్షిజాతులకు కూడా అన్వయించేవి. ఇది మాత్ర గరుత్మంతునికి మాత్రమే అన్వయించేది. గురువుని, లేక బరువుని తీసుకుని మోస్తూ ఎగిరేవాడు అని అర్థం ఈ వ్యుత్పత్తికి. "జగద్గురువైన శ్రీమహావిష్ణువును మోస్తూ ఎగిరేవాడు, ఘనమైన అమృతాన్ని మోస్తూ ఎగిరినవాడు, వాలఖిల్యఋషులు వేలాడిన బరువైన మహావృక్షశాఖ మోస్తూ ఎగిరినవాడు" అనే విశేషార్థాలు ఈ వ్యుత్పత్తి ద్వారా తెలుస్తున్నాయి.

**అథర్వణం గారుడము**

ఈ గరుడోపనిషత్తు అథర్వణవేదానికి సంబంధించినది. అథర్వణవేదానికి బ్రహ్మవేదము, అర్థవేదము, శస్త్రవేదము అని పర్యాయనామాలు. ఈ వేదంలో తాంత్రికవిద్యలు. మాంత్రికవిద్యలు, రోగహరవిద్యలు, విషహరవిద్యలూ అనేకం చెప్పబడినాయి. కరోనా సందర్భంగా ఈ వేదంలోని క్రిమిసూక్తాన్ని పఠించి

వైదికలోకమంతా ఆ వ్యాధి నుండి ఉపశమనాన్ని పొందడం మనమెరిగిన సమీపకాలంలోని చరిత్ర. అటువంటి మహిమాన్విత మంత్రశక్తి కలిగినదీ అధర్వణవేదం. అందులోనిదే ఈ గరుడోపనిషత్తు.

## గరుడోపనిషత్తులోని విషయము

గరుడబ్రహ్మవిద్యగా పేరొందిన ఈ గరుడోపనిషత్తులో విషమును విరిచే విద్య ఉపదేశించబడుతున్నది. అందుకు అవసరమైన మంత్రోపాసనలు ఈ ఉపనిషత్తులో బోధింపబడుతున్నాయి. పరికరములతో, గరుడమాలా మంత్రములతో, గరుడ ద్యానములతో, గరుడనమస్కారములతో, గరుడబీజాక్షరములతో, గరుడమంత్రములతో నిండి ఉంటుందీ ఉపనిషత్తు. అతిభయంకరమైన సర్పముల విషపరిహారము గారుడోపాసనంతో కూడిన ఈ ఉపనిషత్తు వలన కలిగే ఫలితము. విషములు చాలారకాలుగా ఉంటాయి. ఐతే ఏరకం విషమైనా అది ప్రాణాంతకమే. ఇబ్బంది కలిగించేదే. అలా అన్నిరకముల విషపరిహారం ఇందులో చెప్పబడింది. మృత సంజీవనంలాంటి ప్రత్యక్ష విషనివారణ శక్తిగల గరుడమంత్రాలు ఈ ఉపనిషత్తులో ఉపాసన చేయబడుతున్నాయి. ప్రత్యక్ష నిదర్శనాలలో జనంలో ఆస్తిక్య కలిగించే, బ్రహ్మవిద్యను పొందడంలో ప్రతిబంధకంగా నిలిచే అవిద్యను, అజ్ఞానాన్ని, భ్రమ ప్రమాదము మొదలైన మనోదౌర్బల్యం వలన కలిగే దోషాలను పోగొట్టే పరిహారాలు కూడా ఇందులో చెప్పబడటం చేత ఈ గరుడోపనిషత్తు విద్యలను పొందడానికి కూడా ఉపాసించదగినదనే విషయం స్పష్టమౌతున్నది.

## గరుడోపనిషత్తు – దానిప్రచారము

అధర్వణవేదాంతర్గతమైన ఈ గరుడోపనిషత్తును మొట్టమొదట బ్రహ్మగారు నారదులవారికి ఉపదేశించారు. నారదులవారు బృహత్సేనుడికీ, బృహత్సేనుడు ఇంద్రుడికీ, ఇంద్రుడు భరద్వాజమహర్షికి, భరద్వాజుడు ఆయన శిష్యులకీ

ఉపదేశించగా నేటివరకూ ఈ ఉపనిషత్తు ప్రచారాన్ని పొందుతూ వచ్చింది. గతంలో భారతదేశమంతటా కూడా అన్ని సమస్యలకూ మందులతోపాటూ మంత్రాలను కూడా ఆశ్రయించి పరిష్కారాలను పొందేవారు ప్రజలు. ప్రధానంగా పాముకాట్లకు ఊరిలో ఉండే పెద్దలు ఇటువంటి సమస్యలు ఎదురైన సందర్భంలో పాము మొదలైన విషప్రాణులబారిన పడినవారిని మంత్రం వేసే వారివద్దకు తీసునివెళ్ళేవారు. మంత్రం వేసేవారు నియమనిష్ఠలతో గురువుల నుండి పొందిన మంత్రాన్ని ప్రయోగించి రోగిశరీరంలో ఉన్న విషాన్ని పోగొట్టే ప్రక్రియ పూర్వకాలంలో ఉండేది. అటువంటి ప్రక్రియలకు ఈ ఉపనిషత్తు ఆధారమని చెప్పవచ్చు.

## గరుడోపనిషత్తుయొక్క స్వరూపము

ఈ ఉపనిషత్తు “**భద్రంకర్ణేభిః**” అనే శాంతిమంత్రంతో మొదలై అదే శాంతిమంత్రంతో ముగుస్తుంది. గరుడబ్రహ్మవిద్యను తెలిపే ఈ ఉపనిషత్తుకి ఋషి, ఛందస్సు, దేవత, అంగన్యాసకరన్యాసాలుంటాయి. ఋషి చతుర్ముఖబ్రహ్మ, గాయత్రి ఛందస్సు, దేవత గరుత్మంతుడు. అనంతుడు, వామకటకుడు, వాసుకి, తీక్షకుడు, కర్కోటకుడు మొదలైన ప్రధాన నాగదేవతలంతా ఇందులో ప్రస్తావించబడ్డారు. అటువంటి నాగుల నుండి రక్షించమని ప్రార్థించే తొమ్మిదిశ్లోకాల గరుడస్తుతి ఉంటుంది. ఇందులో లోకంలో ఉండే సమస్త విషపూరితప్రాణులనుండీ, అలాగే భూతప్రేతపిశాచయక్షరాక్షసాది సమస్తభయములనుండీ రక్షణ కలిగించమనే ప్రార్థన, భరోసా రెండూ ఇందులో తెలుస్తున్నాయి. ఈ గారుడబ్రహ్మవిద్యను అమావాస్యనాడు ఎవరైతే ఉపాసన చేస్తారో వారికి జీవితకాలంలో సర్పహింస ఉండదని గరుడోపనిషత్తుయొక్క ఫలశ్రుతిలో తెలుపబడింది.

**ఉపసంహారం**

గరుత్మంతుడు తల్లిని మెప్పించిన బలశాలి. పినతల్లి ఐన కద్రువ నుండి తల్లి వినత యొక్క దాస్యాన్ని పోగొట్టిన ఘనుడు. తన సర్పసంతతికి మరణంలేకుండా ఉండడం కోసం అమృతాన్ని తెచ్చి ఇస్తే నీ తల్లికి నా దాస్యం నుండి విముక్తి కలిగిస్తానని పినతల్లి కద్రువ చెప్పగా, అందుకోసం తపస్సు చేసి శ్రీహరిని మెప్పించి వరాలను పొంది, దేవతలను జయించి, వారిని తృప్తిపరచి వారినుండి అమృతాన్ని తెచ్చి తల్లి దాస్యాన్ని విడిపించినవాడు వేదపురుషుడు. అంతటి గొప్పవాడైన గరుత్మంతుడి అనుగ్రహం కలిగినంతనే ఆరోగ్యము, జ్ఞానమూ లభిస్తాయని ఆగమాలు చెబుతున్నాయి. పాంచరాత్రాగమంలో ఏకంగా గరుత్మంతుడి పేర గొప్పగ్రంథమే ఉన్నది. "**వైనతేయ సంహిత, విహగేశ్వరసంహిత**" అని వాటి పేర్లు విష్ణ్వాలయల లోనూ, వైష్ణవ కుటుంబాలలోనూ గరుత్మంతుడికి ప్రత్యేక పూజలుంటాయి. "**వైనతేయేష్టి**" అనే గరుత్మంతుడి కృపకోసం చేసే యజ్ఞం ఆ కోవలోనిదే. అంతటి విశిష్టమైన మహిమలుగల గరుత్మంతుడికి సంబంధించిన ఉపాసన క్రమాన్ని తెలిపే ఈ ఉపనిషత్తు ఎంతో విశిష్టమైనది.

స్వస్తి

# గరుడోపనిషత్

శ్లో. విషం బ్రహ్మాతిరిక్తం స్యాదమృతం బ్రహ్మమాత్రకం ।
బ్రహ్మాతిరిక్తం విషవద్బ్రహ్మమాత్రం ఖగేడహం ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ గరుడోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

గారుడబ్రహ్మవిద్యాం ప్రవక్ష్యామి యాం బ్రహ్మ విద్యాం నారదాయ ప్రోవాచ నారదో బృహత్సేనాయ బృహత్సేన ఇంద్రాయ ఇంద్రో భరద్వాజాయ భరద్వాజో జీవత్కామేభ్యః శిష్యేభ్యః ప్రాయచ్ఛత్ । అస్యాః శ్రీమహాగరుడబ్రహ్మవిద్యాయా బ్రహ్మ ఋషిః । గాయత్రీ ఛందః । శ్రీభగవాన్మహాగరుడో దేవతా । శ్రీమహాగరుడప్రీత్యర్థే మమ సకలవిషవినాశనార్థే జపే వినియోగః । ఓం నమో భగవతే అంగుష్ఠాభ్యాం నమః । శ్రీ మహాగరుడాయ తర్జనీభ్యాం స్వాహా । పక్షీంద్రాయ మధ్యమాభ్యాం వషట్ । శ్రీవిష్ణువల్లభాయ అనామికాభ్యాం హుం । త్రైలోక్య పరిపూజితాయ కనిష్ఠికాభ్యాం వౌషట్ । ఉగ్రభయంకరకాలానలరూపాయ కరతలకరపృష్ఠాభ్యాం ఫట్ । ఏవం హృదయాదిన్యాసః । భూర్భువః సువరోమితి దిగ్బంధః ।

## ధ్యానమ్

స్వస్తికో దక్షిణం పాదం వామపాదం తు కుంచితం ।
ప్రాంజలీకృతదోర్యుగ్మం గరుడం హరివల్లభమ్ ॥ ॥ 1 ॥

అనంతో వామకటకో యజ్ఞసూత్రం తు వాసుకిః ।
తక్షకాః కటిసూత్రం తు హారః కార్కోట ఉచ్యతే ॥ ॥ 2 ॥

పద్మో దక్షిణకర్ణే తు మహాపద్మస్తు వామకే ।
శంఖః శిరఃప్రదేశే తు గులికస్తు భుజాంతరే ॥ ॥ 3 ॥

పౌండ్రకాలికనాగాభ్యాం చామరాభ్యాం సువీతం ।
ఏలాపుత్రకనాగాద్యైః సేవ్యమానం ముదాన్వితమ్ ॥ ॥ 4 ॥

కపిలాక్షం గరుత్మంతం సువర్ణసదృశప్రభం ।
దీర్ఘబాహుం బృహత్స్కంధం నాదాభరణభూషితమ్ ॥ ॥ 5 ॥

ఆజానుతః సువర్ణాభమాకంఠ్యోస్తుహినప్రభం ।
కుంకుమారుణమాకంఠం శతచంద్ర నిభాననమ్ ॥ ॥ 6 ॥

నీలాగ్రనాసికావక్త్రం సుమహచ్చారుకుండలం ।
దంష్ట్రాకరాలవదనం కిరీటముకుటోజ్జ్వలమ్ ॥ ॥ 7 ॥

కుంకుమారుణసర్వాంగం కుందేందుధవలాననం ।
విష్ణువాహ నమస్తుభ్యం క్షేమం కురు సదా మమ ॥ ॥ 8 ॥

ఏవం ధ్యాయేత్త్రిసంధ్యాసు గరుడం నాగభూషణం ।
విషం నాశయతే శీఘ్రం తూలరశిమివానలః ॥ ॥ 9 ॥

ఓమీమోం నమో భగవతే శ్రీమహాగరుడాయ పక్షీంద్రాయ విష్ణువల్లభాయ
త్రైలోక్యపరిపూజితాయ ఉగ్రభయంకరకాలానలరూపాయ వజ్రనఖాయ
వజ్రతుండాయ వజ్రదంతాయ వజ్రదంష్ట్రాయ వజ్రపుచ్ఛాయ
వజ్రపక్షాలక్షితశరీరాయ ఓమీకేహ్యేహి శ్రీమహాగరుడాప్రతిశాసనాస్మిన్నావిశావిశ
దుష్టానాం విషం దూషయదూషయ స్పృష్టానాం నాశయనాశయ
దందశూకానాం విషం దారయదారయ ప్రలీనం విషం ప్రణాశయప్రణాశయ
సర్వవిషం నాశయనాశయ హనహన దహదహ పచపచ
భస్మీకురుభస్మీకురు హుం ఫట్ స్వాహా ॥
చంద్రమండలసంకాశ సూర్యమండలముష్టిక । పృథ్వీమండలముద్రాంగ
శ్రీమహాగరుడాయ విషం హరహర హుం ఫట్ స్వాహా ॥ ఓం క్షిప స్వాహా ॥
ఓమీం సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషాణాం చ విషరూపిణీ
విషదూషిణీ విషశోషణీ విషనాశినీ విషహారిణీ హతం విషం నష్టం
విషమంతఃప్రలీనం విషం ప్రనష్టం విషం హతం తే బ్రహ్మణా విషం
హతమింద్రస్య వజ్రేణ స్వాహా ॥
ఓం నమో భగవతే మహాగరుడాయ విష్ణువాహనాయ త్రైలోక్యపరిపూజితాయ
వజ్రనఖవజ్రతుండాయ వజ్రపక్షాలంకృతశరీరాయ ఏహ్యేహి మహాగరుడ
విషం ఛింధిచ్ఛింధి ఆవేశయావేశయ హుం ఫట్ స్వాహా ॥

సుపర్ణోఽసి గరుత్మాన్త్రివృత్తే శిరో గాయత్రం చక్షుః స్తోమ ఆత్మా
సామ తే తనూర్వామదేవ్యం బృహద్రథంతరే పక్షౌ యజ్ఞాయజ్ఞియం
పుచ్ఛం ఛందాంస్యంగాని ధిష్ణియా శఫా యజూంశి నామ ॥
సుపర్ణోఽసి గరుత్మాందివం గచ్ఛ సువః పత ఓమీం బ్రహ్మవిద్యా
మమావాస్యాయాం పౌర్ణమాస్యాయాం పురోవాచ సచరతి సచరతి
తర్త్కారీ మర్త్కారీ విషనాశినీ విషదూషిణీ విషహారిణీ హతం

విషం నష్టం విషం ప్రనష్టం విషం హతమింద్రస్య వజ్రేణ స్వాహా ॥
విషం హతం తే బ్రహ్మణావిషమింద్రస్య వజ్రేణ స్వాహా
తత స్వయం । యద్యనంతకదూతోఽసి యది వానంతకః స్వయం సచరతి
సచరతి తర్త్కారీ మర్త్యారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం నష్టం
విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా విషమింద్రస్య
వజ్రేణ స్వాహా । యది వాసుకిదూతోఽసి యది వా వాసుకిః స్వయం
సచరతి సచరతి తర్త్కారీ మర్త్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం
నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా
విషమింద్రస్య వజ్రేణ స్వాహా యది వా తక్షకః స్వయం సచరతి
సచరతి తర్త్కారీ మర్త్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం
నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం బ్రహ్మణా
విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥

యది కర్కోటకదూతోఽసి యది వా కర్కోటకః స్వయం సచరతి సచరతి
తర్త్కారీ మర్త్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం నష్టం విషం
హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥
యది పద్మకదూతోఽసి యది వా పద్మకః స్వయం సచరతి సచరతి
తర్త్కారీ మర్త్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం
నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా
విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥

యది మహాపద్మకదూతోఽసి యది వా మహాపద్మకః స్వయం
సచరతి సచరతి తర్త్కారీ మర్త్కారీ విషనాశినీ విషదూషిణీ హతం
విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా
విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥

యది శంఖకదూతోఽసి యది వా శంఖకః స్వయం
సచరతి సచరతి తర్క్కారీ మర్క్కారీ విషనాశినీ విషదూషిణీ
హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం
హతం తే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥
యది గులికదూతోఽసి యది వా గులికః స్వయం సచరతి సచరతి
తర్క్కారీ మర్క్కారీ విషనాశినీ విషదూషిణీ విషహారిణీ
హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం
హతం తే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥
యది పౌండ్రకాలికదూతోఽసి యది వా పౌండ్రకాలికః స్వయం
సచరతి సచరతి తర్క్కారీ మర్క్కారీ విషనాశినీ విషదూషిణీ
విషహారిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ
విషం హతం తే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥
యది నాగకదూతోఽసి యది వా నాగకః స్వయం సచరతి సచరతి
తర్క్కారీ మర్క్కారీ విషనాశినీ విషదూషిణీ విషహారిణీ హతం
విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే
బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా ॥
యది లూతానాం ప్రలూతానాం యది వృశ్చికానాం యది ఘోటకానాం
యది స్థావరజంగమానాం సచరతి సచరతి తర్క్కారీ మర్క్కారీ
విషనాశినీ విషదూషిణీ విషహారిణీ హతం విషం నష్టం విషం
హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా విషమింద్రస్య
వజ్రేణ స్వాహా । అనంతవాసుకితక్షకకర్కోటకపద్మకమహాపద్మక
శంఖకగులికపౌండ్రకాలికనాగక ఇత్యేషాం దివ్యానాం
మహానాగానాం మహానాగాదిరూపాణాం విషతుండానాం విషదంతానాం
విషదంష్ట్రాణాం విషాంగానాం విషపుచ్ఛానాం విశ్వచారాణాం

వృశ్చికానాం లూతానాం ప్రలూతానాం మూషికాణాం గృహగౌలికానాం
గృహగోధికానాం ఘ్రుణసానాం గృహగిరిగహ్వరకాలానలవల్మీకోద్భూతానాం
తార్ణానాం పర్ణానాం కాష్ఠదారువృక్షకోటరస్థానాం
మూలత్వగ్దారునిర్యాసపత్రపుష్పఫలోద్భూతానాం దుష్టకీటకపిశ్వాన
మార్జారజంబుకవ్యాఘ్రవరాహాణాం జరాయుజాండజోద్భిజ్జస్వేదజానాం
శస్త్రబాణక్షతస్ఫోటవ్రణమహావ్రణకృతానాం కృత్రిమాణామన్యేషాం
భూతవేతాలకూష్మాండపిశాచప్రేతరాక్షసయక్షభయప్రదానాం
విషతుండదంష్ట్రానాం విషాంగానాం విషపుచ్ఛానాం విషాణాం
విషరూపిణీ విషదూషిణీ విషశోషిణీ విషనాశినీ విషహారిణీ
హతం విషం నష్టం విషమంతఃప్రలీనం వి ప్రనష్టం విషం హతం తే
బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా । య ఇమాం బ్రహ్మవిద్యామమావాస్యాయాం
పఠేచ్ఛృణుయాద్వా యావజ్జీవం న హింసంతి సర్పాః । అష్టౌ బ్రాహ్మణాన్గ్రాహయిత్వా
తృణేన మోచయేత్ । శతం బ్రాహ్మణాన్గ్రాహయిత్వా చక్షుషా మోచయేత్ ।
సహస్రం బ్రాహ్మణాన్గ్రాహయిత్వా మనసా మోచయేత్ । సర్పాంజలే న ముంచంతి ।
తృణే న ముంచంతి । కాష్ఠే న ముంచంతీత్యాహ భగవాన్బ్రహ్మేత్యుపనిషత్ ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి గరుడోపనిషత్సమాప్తః**